నిధులున్నా.. నిర్లక్ష్యం

- రోజువారీ సంతకు మోక్షమెన్నడో?
- మందుబాబులకు అడ్డాగా మార్కెట్ షెడ్లు
- ఇబ్బంది పడుతున్న కాలనీ ప్రజలు


రోజువారీ సంత మార్కెట్ షెడ్లు

యైటింక్లయిన్‌కాలనీ: తాజా కూరగాయలను ప్రజలకు అందించాలని రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ తెలంగాణ చౌరస్తా సమీపంలోని వాటర్ ట్యాంకు వద్ద ఉన్న స్థలాన్ని రోజువారీ సంత కోసం కేటాయించారు. మార్కెట్ నిర్మాణం కోసం రూ.65లక్షలు మంజూరు కాగా అప్పటి ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ 2017లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. మధ్యలో పనులు ఆగిపోవడంతో ప్రస్తుత్తం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పనులు ప్రారంభించగా కేవలం మార్కెట్ షెడ్లు నిర్మించి వదిలేశారు. దాదాపు ఐదేళ్లయినా ఇప్పటివరకు వినియోగదారులకు అందుబాటులోకి రాలేదు.

మందుబాబులకు అడ్డాగా మార్కెట్ షెడ్లు

అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనుల్లో జాప్యం జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా మార్కెట్ చుట్టూ ప్రహరీ నిర్మించకపోవడంతో మార్కెట్ ముందున్న రెండు మద్యం షాపుల్లో మద్యం కొనుగోలు చేసి రాత్రి, పగలు అనే తేడా లేకుండా మార్కెట్ షెడ్లలో మద్యం సేవించడంతో పాటు మూత్రవిసర్జన చేస్తున్నారని కాలనీ ప్రజలు వాపోతున్నారు. మహిళలు అటువైపు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, రామగుండం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని రోజువారీ సంతను అందుబాటులోకి తీసుకురావాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

పనులు పూర్తిచేయాలి



రోజువారీ మార్కెట్ లేకపోవడంతో తాజా కూరగాయలు కావాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి రోజువారీ సంత పనులు త్వరగా పూర్తి చేయాలి.

– భాగ్యలక్ష్మి, అల్లూరు, యైటింక్లయిన్‌కాలనీ

అందరికీ ఉపయోగకరం



ప్రతిరోజూ సంత నిర్వహిస్తే కాలనీవాసులందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. అన్నిరకాల కూరగాయలు ఒక్కచోట లభిస్తాయి. వినియోగదారులకు దూరభారం తప్పుతుంది.

– మల్లమ్మ, అల్లూరు, యైటింక్లయిన్‌కాలనీ

‘ప్రతిపక్షాలకు ఓటమి తప్పదు’


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

ఓదెల: రానున్న ఎన్నికల్లో మూడోసారి ప్రతిపక్షాలకు ఓటమి తప్పదని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని పొత్కపల్లి, శానగొండ, రూపునారాయణపేట గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థి ఎవరనేది ఇంకా తెలియదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి లాంటి పథకాలు దేశంలోనే నెంబర్‌వన్‌గా గుర్తించబడ్డాయన్నారు. వారెంటీలేని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చినా నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకదేవి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఆళ్ల రాజిరెడ్డి, ఎంపీటీసీ రెడ్డి స్వరూప శ్రీనివాస్, పెద్దపల్లి మార్కెట్ వైస్‌చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, రైతుసమితి కోఆర్డినేటర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మండల కోఆప్షన్ షాహిత్ అలీ, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజన్న, నాయకులు వెయ్యిగండ్ల తిరుపతి, రవి, సాయిలు, ఆళ్ల స్వప్న, చిక్కుడు రమ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేయాలి


నిరసన తెలుపుతున్న రైతులు

ముత్తారం: మండలంలోని సర్వారం గ్రామంలో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులను ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోకపోవడంతో పంటలు ఎండుతున్నాయని మంగళవారం రైతులు నిరసనకు దిగారు. 15రోజుల నుంచి 100హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ సరఫరా కాక మాటిమాటికీ ట్రిప్ అవడంతో మోటార్లు పనిచేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ట్రాన్స్‌ఫార్మర్ కింద సుమారు 60ఎకరాలకు పైగా పొలాలు ఉన్నాయని, ఆ పొలాలు నీరు అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యతో మోటార్లు పనిచేయక పొట్టదశలో ఉన్న పొలాలు చేతికందే సమయంలో ఎండుతున్నాయని రైతులు వాపోయారు. ట్రాన్స్‌ఫార్మర్ ట్రిప్ అవడంతో మోటార్లు నడవడం లేదని సంబంధిత ట్రాన్స్‌కో ఏఈకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌కో ఉన్నత అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేయకపోతే ముత్తారంలోని ట్రాన్స్‌కో కార్యాలయాన్ని ముట్టడిస్తామని రైతులు పేర్కొన్నారు.

దళితులను దగా చేస్తున్న సీఎం కేసీఆర్


ప్రచారం చేస్తున్న విజయరమణారావు

జూలపల్లి: సీఎం కేసీఆర్ దళితులను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు ఆరోపించారు. మండలంలోని పెద్దాపూర్‌లో పల్లెపల్లెకు విజ్జన్న, గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాదయాత్ర చేస్తూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కుటుంబ, నిరంకుశ పాలన నడుస్తోందని, కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కే గ్యాస్ సిలిండర్, రూ.2లక్షల రుణమాఫీ, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థికసాయం, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12లక్షల ఆర్థికసాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ సేవలను వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న సూపరింటెండెంట్ ప్రభాకర్

పాలకుర్తి: పోస్టాఫీస్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని సబ్ డివిజనల్ తపాలా అధికారి శ్రీనివాస్ అన్నారు. బసంత్‌నగర్ పోస్టాఫీస్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోస్టాఫీస్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. జీడీనగర్ సర్పంచ్ సూర సమ్మయ్య, ఎంపీటీసీ బండారి శ్రీవాణి, ఎస్‌పీఎం ఓదెలు, మెయిల్ ఓవర్సీర్లు సతీశ్, పోచయ్య, పోస్టుమ్యాన్ రవీందర్ పాల్గొన్నారు.

పోస్టాఫీసు ద్వారా ఆధునిక సేవలు

పెద్దపల్లిరూరల్: పోస్టాఫీసుల ద్వారా ప్రజలకు ఆధునిక సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పోస్టల్ సూపరింటెండెంట్ ప్రభాకర్ అన్నారు. ప్రపంచ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి ప్రధాన పోస్టాఫీసులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న లైఫ్ ఇన్సూరెన్స్‌తో పాటు రికరింగ్, సేవింగ్, టైమ్, పీఎల్‌ఐ, తదితర పథకాల గురించి వివరించారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ సునీల్, ఇన్‌స్పెక్టర్ అరికాల నరేశ్, పోస్టుమాస్టర్ రాజు, డిప్యూటీ పోస్టుమాస్టర్ ఆంజనేయులు ఉన్నారు.

ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఆర్డీవో హనుమనాయక్

మంథని: ఎన్నికల కమిషన్ నియమావళిని ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. మంథనిలోని ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోడ్ అమల్లోకి వచ్చిందని, అందరూ అనుసరించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణపై తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు ఉంటాయన్నారు. నియోజకవర్గంలో 2,30,306 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. సర్వీస్ ఓటర్లు 155, కొత్తగా 7144 మంది ఓటర్లుగా నమోదైనట్లు పేర్కొన్నారు. 288 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, దివ్యాంగులు, 80ఏళ్ల పైబడిన వారు ఇంటి నుంచి ఓటు వినియోగించుకునే వీలును ఎన్నికల కమిషన్ కల్పించిందని తెలిపారు. ఇందుకు ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోలీస్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నామని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కాగా రామగిరి మండలం నాగెపల్లిలో వాహనాల తనిఖీల్లో లభించిన రూ.3లక్షలను స్వాధీనం చేసుకొని ఎన్నికల అధికారికి అప్పగించినట్లు ఆయన చెప్పారు.

ప్రార్థనా స్థలాల్లో సమావేశాలు వద్దు


మాట్లాడుతున్న ఆర్డీవో మధుమోహన్

పెద్దపల్లిరూరల్: రాజకీయ పార్టీల నేతలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రార్థనా స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో సమావేశాలు నిర్వహించొద్దని ఆర్డీవో మధుమోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ఉల్లంఘనలపై ఫిర్యాదులను సివిజిల్ యాప్‌లో చేయొచ్చన్నారు. ఆ వీడియోలో లొకేషన్‌తో సహా సమాచారం అందుతుందన్నారు. ఇప్పటికే ఫ్లెక్సీల తొలగింపు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సమస్యలు చర్చించకుండానే మండల సభ వాయిదా


సమావేశం వాయిదా వేస్తున్న ఎంపీపీ రమాదేవి

జూలపల్లి: ఎన్నికల కోడ్ కారణంగా గ్రామాల్లోని సమస్యలను చర్చించకుండానే మండల సభ వాయిదా పడింది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన ప్రారంభమైన సమావేశంలో నివేదికలు సభ్యులకు పంపిణీ చేసిన తదుపరి సభ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశానికి ఒకరోజు ముందు ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం, కోడ్ అమల్లోకి రావడంతో మండల స్థాయి అధికారులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల శిక్షణకు వెళ్లడంతో అధికారులు ఎవరూ హాజరు కాలేదు. దీంతో సభ వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించారు. సర్పంచులు పద్మ బుచ్చయ్య, శకుంతల, తిరుపతి, ఈర్ల మల్లేశం, సంతోష్‌రావు, ఎల్లయ్య, పద్మశ్యాం, ఎంపీటీసీలు దండె వెంకటేశం, మల్లేశ్ యాదవ్, కత్తెర్ల శ్రీనివాస్, అధికారులు మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, వెటర్నరీ వైద్యుడు అత్తారొద్దీన్, ఎంఈవో కవిత, ఏఈ సుమలత, మండల కోఆప్షన్ లాల్‌మహ్మద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దాసరి సతీమణి ఇంటింటా ప్రచారం


ప్రచారంలో ఎమ్మెల్యే దాసరి సతీమణి పుష్పలత

కాల్వశ్రీరాంపూర్: నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మరోమారు కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలత ప్రజలను కోరారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్‌లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందిందని, ప్రజలంతా బీఆర్‌ఎస్‌కే తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని ఆమె అన్నారు. ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, మహిళా అధ్యక్షురాలు మానస పాల్గొన్నారు.

ఎలిగేడులో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

ఎలిగేడు: పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలకేంద్రంలోని బీసీ కాలనీలో బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ యూత్ నాయకులు ఎం.రాకేశ్, ఎం.అనిల్, బి.సుమన్, కె.నరేశ్, సురేశ్, శ్రీకాంత్, ఓంకార్, మధుకర్, అజయ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌దే అధికారం

సుల్తానాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని సుల్తానాబాద్ జెడ్పీటీసీ మినుపాల స్వరూప అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో ఊట్ల వరప్రదీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్‌లు మినుపాల ప్రకాశ్‌రావు, అంతటి అన్నయ్యగౌడ్, దేవేందర్‌కుమార్, కోట శ్రీనివాస్, దుర్గయ్య, శంకర్, కిరణ్, అనిల్, తిరుపతి, రాకేశ్, హేమన్, రాజ్, నిస్సీ, వేణు, అమీనుద్దీన్, సందాని పాల్గొన్నారు.

మొదలైన మధ్యాహ్న భోజనం


అన్నం వడ్డిస్తున్న నిర్వాహకులు

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మంగళవారం నుంచి అందిస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వర్కర్లు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వం పరిష్కారానికి హామీ ఇవ్వడంతో సోమవారం సమ్మె విరమించిన వర్కర్లు మంగళవారం నుంచి విద్యార్థులకు భోజనం అందించారని ఎంఈవో సురేందర్ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

✦మండల సభ వాయిదా

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేని కారణంగా వాయిదా వేసినట్లు ఎంపీడీవో రాజు తెలిపారు. మంగళవారం ఎంపీపీ స్రవంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి సభ్యులు హాజరుకాలేదు. కోరం లేని కారణంగా సభ వాయిదా వేసినట్లు ఎంపీడీవో ప్రకటించారు.

✦రేపు వాలీబాల్ సెలక్షన్స్

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లిలో సుల్తానాబాద్ జోన్ వాలీబాల్ సెలక్షన్స్, టోర్నమెంట్‌ను గురువారం నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ సెక్రటరీ కన్న రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 14, 17 బాలబాలికలకు ఎస్‌జీఎఫ్‌ఐ జోనల్ స్థాయి వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో క్రీడలు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 96402 40225 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

✦బీఎస్పీని ఆదరించాలి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఆర్‌ఎఫ్‌సీఎల్ కర్మాగారం ఆవరణలో బీఎస్పీ పార్టీని ఆదరించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. బీఎస్పీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బీఎస్పీ నాయకులు కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులతో వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో బీఎస్పీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ అంతర్గాం మండల అధ్యక్షుడు చిలుక రామ్మూర్తి, నియోజకవర్గ నాయకులు గద్దల శ్రీనివాస్, జనగామ మల్లేశ్, తోకల రమేశ్, కాసర్ల పోషమల్లు, బషీర్, తిరుపతి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

✦రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్‌కు సన్మానం

సుల్తానాబాద్: రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్‌గా నియామకమైన పాల రామారావును మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బాలాజీరావు సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ప్రేమ్‌చందర్‌రావు, రైతుబంధు మండల అధ్యక్షుడు రాజమల్లయ్య, ఏఎంసీ వైస్‌చైర్మన్ మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

✦డిప్యూటీ తహసీల్దార్‌గా కోటేశ్వర్‌రావు

కమాన్‌పూర్: మండల డిప్యూటీ తహసీల్దార్‌గా సుదాటి కోటేశ్వర్‌రావు మంగళవారం విధుల్లో చేరారు. సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కోటేశ్వర్‌రావుకు డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి కల్పించి కమాన్‌పూర్‌కు బదిలీ చేశారు. గతంలో ఆయన ఆర్‌ఐగా విధులు నిర్వర్తించారు.

✦కమాన్‌పూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా శేషయ్యసూరి

కమాన్‌పూర్: కమాన్‌పూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఎంపీవో శేషయ్యసూరిని నియమిస్తూ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

గోడ మీద రాతల తొలగింపు


గోడపై రాతలు తొలగిస్తున్న సిబ్బంది

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్: ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో జిల్లా కేంద్రంలోని గోడలపై రాజకీయ పార్టీలు రాసిన రాతలను తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది శ్రమిస్తున్నారు. భవనాలపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగులను మంగళవారం తొలగించారు.

నియామకం

✦ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా స్వామి

ఓదెల: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రేగుల స్వామి ఎన్నికైనట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొంద్ర శంకర్ మంగళవారం ప్రకటించారు. ఎన్నికైన స్వామి మాట్లాడుతూ నవంబర్ 23న జరిగే యుద్ధభేరి సభను విజయవంతం చేయాలన్నారు.


✦కురుమసంఘం కార్యవర్గం ఎన్నిక

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్ కురుమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా జంగం రాజమల్లు, ఉపాధ్యక్షుడిగా కంబల్ల చిన్న లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా కచ్చు చిన్న మహంకాళి, క్యాషియర్‌గా కచ్చు శంకర్, సలహాదారుగా పెద్ది సతీశ్, కార్యవర్గ సభ్యులుగా కంబల్ల కవిత, జంగం కనుకమ్మ, భూమల్ల నరేశ్, బైర తిరుపతి, ఓరుగల స్వామి, నరేశ్, నిట్లు రమేశ్, భూమల్ల ఐలయ్య, కంబల్ల భూమయ్య, అమరగొండ ఐలయ్య, పోశాలు, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

✦వాల్మీకిబోయ గ్రామ కమిటీ కార్యవర్గం

ఎలిగేడు: వాల్మీకిబోయ గ్రామ నూతన కమిటీ కార్యవర్గాన్ని మాజీ అధ్యక్షుడు బుకాల సారయ్య, జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ముత్కేల మల్లేశం, ఉపాధ్యక్షులుగా భోగి శ్రీనివాస్, కుడుదుల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా భోగి సతీశ్, సహాయ కార్యదర్శిగా కుడుదుల నరేశ్, క్యాషియర్‌గా బలంతుల ఎల్లయ్య, కార్యవర్గసభ్యులుగా బలంతుల కొండయ్య, కెంగర్ల అంజయ్య, గుజ్జుల నంబయ్య, గుజ్జుల సది, ముతికల లచ్చయ్య, బలంతుల రంగయ్య ఎన్నికయ్యారు. నాయకులు ముంజం మల్లయ్య, మహేందర్, శంకర్, ముత్కల శ్రీధర్, సది, గుజ్జుల కనుకయ్య, రాజేశం, రాములు, రాజు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఎండిన చెట్టు



సుల్తానాబాద్‌రూరల్: ఎండిన చెట్టుతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి శివారులోని రాజీవ్ రహదారి పక్కన ఎండిన చెట్టు ఎప్పుడు విరిగి పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎండిన చెట్టును తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సత్కారం


ఎమ్మెల్యేను సత్కరిస్తున్న పాలకమండలి

పెద్దపల్లిరూరల్: ఓదెల మల్లన్న పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని మంగళవారం పెద్దపల్లిలోని ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటకు చెందిన పలువురు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో బీఆర్‌ఎస్‌లో చేరారు. రాజయ్య, శంకరయ్య, మధునయ్య, కనకయ్య, పర్వతాలు, అర్జున్, భిక్షపతి తదితరులకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

సుల్తానాబాద్: మహబూబ్‌నగర్‌లో 15 నుంచి 17వ తేదీ వరకు డీటీఎఫ్ రాష్ట్ర రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌రెడ్డి కోరారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పెద్దపేట రాజు, మండలాధ్యక్షుడు అంజయ్య పాల్గొన్నారు.

సఖి కేంద్రం సేవలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సఖి అవగాహన సదస్సు నిర్వహించారు. సఖి కేంద్రం ఐదురకాల సేవలను మహిళలకు వివరించారు. మహిళలు ప్రధానంగా లింగ వివక్షత, వరకట్నం వేధింపులు జరిగినప్పుడు సఖి కేంద్రాన్ని ఆశ్రయించాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరళి, సీవో పారిజాతం, సఖి సిబ్బంది కె.అశ్విత, కె.శ్వేత పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి


అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు మాధవి

పాలకుర్తి: మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వికాస తరంగిణి వైద్యురాలు మాధవి అన్నారు. ఎస్టీపీసీ వికాస తరగింణి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వేంనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య వికాస్ ఉచిత వైద్య శిబిరంలో మహిళలు ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మహిళలు అధికశాతం గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ల బారిన పడుతున్నారని, వాటిని ఆదిలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చన్నారు. గ్రామంలోని 60మంది మహిళలకు గర్భాశయ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎస్‌ఆర్‌ఐ పోతురాజుల అంబికా రాధాకిషన్ దంపతుల సహకారంతో నిర్వహించిన ఈశిబిరంలో ఉపసర్పంచ్ బట్టు పరమేశ్వరి, దీపిక, రవీందర్, శ్రీధర్, గోపు రామయ్య, వికాస తరగింణి సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే ప్రజాసంక్షేమం


ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమాదేవి

జూలపల్లి: తెలంగాణను అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజాసంక్షేమం బీఆర్‌ఎస్ తోనే సాధ్యమని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అన్నారు. మండలంలోని పెద్దాపూర్ అమ్లెట్ గ్రామం కుర్మపల్లెలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదేళ్లలో అమలు చేసిన పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ, బీఆర్‌ఎస్‌ను మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ గ్రామాధ్యక్షుడు పూరెల్ల గంగయ్య, తొగరు శ్రీనివాస్, కొండపల్లి కృష్ణమూర్తి, గడ్డమీది శ్రీనివాస్, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశ్‌యాదవ్, రాజన్నల రాజయ్య, రాంగోపాల్‌రెడ్డి ఉన్నారు.